

# నవభూమి హైదరాబాద్

03 మే,2025 శనివారం|పేజీలు:7

www.epaper.navabhoomi.in


## దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ

■ తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ అభినందనలు

■ 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

దేశవ్యాప్తంగా జరగబోయే ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియకు తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలవడం తనకెంతో గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "జనగణనలో కులగణనకు తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సీడబ్ల్యూసీ కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. నాలుగు గోడల మధ్య, నలుగురి ఆలోచనలతో కాకుండా.. మొత్తం పౌరసమాజం, తెలంగాణ మేధావులు, వివిధ కులసంఘాల నాయకులు, విద్యావేత్తల నుంచి అత్యంత పారదర్శకంగా సలహాలు, సూచనలు స్వీకరించి శాస్త్రీయంగా తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయాన్ని సీడబ్ల్యూసీ తన తీర్మానంలో ప్రస్తావించింది. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం.

ఒక గొప్ప సామాజిక విప్లవానికి నాంది పలికే ప్రక్రియ విషయంలో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవడం నాకెంతో గర్వకారణంగా ఉంది. అత్యద్భుతంగా, అత్యంత పారదర్శకంగా కులగణన నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను దేశ స్థాయిలో చాటిన ప్రతి ఒక్కరికీ మరోసారి నా అభినందనలు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు సీడబ్ల్యూసీ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ తాము కేవలం కులాల లెక్కలు మాత్రమే తీయలేదని, వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా పరమైన వెనుకబాటుతనాన్ని కచ్చితంగా నిర్ధారించామని చెప్పారు. ఇంత పకడ్బందీగా కులగణన గతంలో ఎప్పుడూ జరగలేదని తెలిపారు. తాము జరిపిన కులగణన ఆధారంగా అభివృద్ధి ఫలాలను, ఉపాధి కల్పనను అందించే విషయంపై చర్యలు ప్రారంభించామన్నారు.

**తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం ఫాలో అవ్వాలి: సీడబ్ల్యూసీ**

ఢిల్లీలో అత్యవసరంగా సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను అభినందించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం చేసిన కులగణన గురించి సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వగా సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మోడల్‌ని ఫాలో కావాలని సూచించింది. పౌర సమాజం సామాజిక కార్యకర్తలు వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియలో భాగస్వాములు చేశారని, అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాలు సేకరించారని సీడబ్ల్యూసీ వివరించింది. తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని కేంద్రం ఫాలో అవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గట్టిగా కోరుతోంది. ఈ నేపథ్యంలోనే పెహల్గాం ఉగ్రదాడి మృతులకు సీడబ్ల్యూసీ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాల బాధ.. మొత్తం దేశం బాధ అని పేర్కొంది. ఉగ్రదాడికి దేశం మొత్తం జవాబుదారీతనం అని, న్యాయం కోసం ఎదురు చూస్తోందని తెలిపింది. ఇది రాజకీయాలకు సమయం కాదని, పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పడానికి ఉగ్రవాదాన్ని నిర్ణయాత్మకంగా అరికట్టడానికి ఒక దేశంగా మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించాల్సిన సమయం అని వ్యాఖ్యానించింది.

ఉగ్ర దాడికి సూత్రధారులు, నేరస్థులు పూర్తి పరిణామాలను ఎదుర్కోవాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌ను ఒంటరిగా చేసి శిక్షించడానికి భారత ప్రభుత్వం దృఢంగా, వ్యూహాత్మక స్పష్టతతో అంతర్జాతీయ సమన్వయంతో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతోంది. బాధితుల కుటుంబాలకు నిరంతర నైతిక, సంస్థాగత మద్దతు ఇవ్వాలని కూడా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. బాధిత కుటుంబాలకు పరిహారం మాత్రమే కాకుండా..దీర్ఘకాలిక పునరావాసం, మానసిక మద్దతు కల్పించాలని డిమాండ్ చేసింది.

## డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి

❑ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, హైదరాబాద్ మే 2 నవభూమి :** ప్రభుత్వం డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మచ్చ బొల్లారంలోని డ్రైనేజీ సమస్యను పరిశీలించడానికి ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫార్చ్యూన్ ఎంక్లేవ్ కాలనీలో డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్య తీవ్రం గా ఉందని అన్నారు. ఇక్కడ వివిధ హై రైజ్ బిల్డింగ్‌ల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా వదిలిన మురుగునీరు అంత రోడ్లపైకి వస్తుందని తెలిపారు. మురుగు నీటి వల్ల ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్ కాలనీ వారికి దారి లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలన్నా, గర్భిణులు హాస్పిటల్స్‌కి వెళ్లాలన్నా, సీనియర్ సిటిజన్స్ పనులపై బయటికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అవుట్‌లెట్ సమస్యను పరిశీలించిన తర్వాత పైపులైన్ బాక్స్ డ్రెన్ ఏర్పాటుచేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అధికారులు ప్రతిపాదనలు చేశారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులను ఆదేశించామని చెప్పారు.

## ఫిల్మ్ నగర్‌లో భూ ఆక్రమణలు.. కలెక్టర్‌కు ఫిర్యాదు




**హైదరాబాద్ హైదరాబాద్ మే 2 నవభూమి :** షేక్‌పేట్ మండలం ఫిల్మ్‌నగర్‌లో భూ ఆక్రమణలపై హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఇవాళ(శుక్రవారం) ఫిర్యాదు అందింది. దీన్ దయాళ్ నగర్‌లోని 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఫిర్యాదు చేశారు. పలుమార్లు అధికారులను కంపౌండ్ వాల్ నిర్మాణం కోసం కోరినప్పటికీ స్పందించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని చింతల రామచంద్రారెడ్డి కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ అనుదీప్ ఆదేశించారు. ఆక్రమణలు నివారించేందుకు జీహెచ్‌ఎంసీ ల్యాండ్స్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అనుదీప్ సూచించారు. అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ అనుదీప్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ఇళ్ల నిర్మాణంపై చర్చ:**

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ నియోజకవర్గానికి 4,000 ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించిందని చింతల రామచంద్రారెడ్డి గుర్తు చేశారు. హౌసింగ్ ప్రాజెక్టులపై ప్రణాళిక ఏమైనా రూపొందించారా అని కలెక్టర్ అనుదీప్‌ను చింతల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. రూరల్ ఏరియాల్లో స్థలం ఉన్న వారు ఉంటే వారికి రూ. 5 లక్షల చొప్పున ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ మంజూరవుతుందని కలెక్టర్ తెలిపారు. అర్బన్ ఏరియాల్లో స్థలం కలిగినవారు తక్కువగా ఉన్నందున ప్రత్యేక మోడిఫైడ్ హౌసింగ్ స్కీమ్ రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి సంబంధించి 3,500 ఇళ్ల నిర్మాణానికి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ అనుదీప్ పేర్కొన్నారు

## సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్‌కు దర్శకరత్న దాసరి నారాయణరావు అవార్డు





**హైదరాబాద్ మే 2 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** తెలుగు సినీ పరిశ్రమకు అమోఘ సేవలందించిన సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్‌కి, దర్శకరత్న దాసరి నారాయణరావు పేరు మీద ఏర్పాటైన ప్రతిష్టాత్మక పురస్కారం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన వేడుక వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు మురళీమోహన్, సుమన్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రఖ్యాత డబ్బింగ్ ఆర్టిస్ట్ నటుడు సాయికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు బల్లేపల్లి మోహన్ సంగీత సాధనను ఘనంగా ప్రశంసించారు. వేమన పద్యాలను ఆధునిక సంగీతంలో మలచిన ఆయన విశిష్ట ప్రయోగాలు, శిలా నీవే- శిల్పి నీవే - శిల్పం నీవే వంటి తాత్విక గీతాలు, ఆయన చిత్రం ఎలాకా మజాకా వంటి ప్రత్యేకతలు ఈ అవార్డుకు సంపూర్ణ న్యాయం చేశాయి. అవార్డును అందుకున్న అనంతరం బల్లేపల్లి మోహన్ స్పందిస్తూ దర్శకరత్న దాసరి నారాయణరావు పేరు మీద ఇచ్చిన ఈ అవార్డు నా సంగీత యాత్రలో ఒక మైలురాయి. ఈ గౌరవం నాకు కొత్త బాధ్యతను ఇచ్చింది. నాకు నమ్మకం ఉంచిన నిర్వాహకులకు, ప్రేమగా ఆశీర్వదించిన ప్రేక్షకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు.

తెలుగు తాత్వికతను సంగీతంలో లీనంగా మలచిన మోహన్, ఈ గౌరవంతో తన సంగీత యాత్రను మరింత బలంగా, విలువతో ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో ఉన్నారు.

## కౌకూర్‌లో ముత్యాల పోచమ్మ అమ్మవారి దేవాలయంలో అన్నదానం





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మే 2:** మచ్చ బొల్లారం డివిజన్ లోని కౌకూర్లో ముత్యాలమ్మ పోచమ్మ తల్లి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయమునే అమ్మవారికి అభిషేకము కుంకుమార్చన తదినంతరం అన్న ప్రసాద వితరణ జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ధోలి రమేష్ లక్ష్మణ్ యాదవ్ సురేందర్ రెడ్డి స్వామి భక్తులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - మే 2:(నవభూమి ప్రతినిధి)** చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభతో విజయఢంకా మోగించిన త్రివేణి స్కూల్ పాఠశాల విద్యార్థులు" బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాద పూర్వకంగా కలువగా, పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భరత్ రాథోడ్ (590), శ్రీహిత(583), విద్యా చైత్ర(577), అమృత(576), శ్రీశాంత్ (575), వరుణ్ కుమార్(570) లను ఎమ్మెల్యే అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న త్రివేణి స్కూల్ విద్యార్థులకు నా ఆశీస్సులు. యాజమాన్యానికి నా అభినందనలు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఓ సుబ్బారావు, సి ఆర్ ఓ వెంకట్రావు ప్రిన్సిపల్ శివకీర్తన వైస్ ప్రిన్సిపాల్ నళిని క్యాంపస్ ఇంచార్జి క్రాంతి, చిన్నారావు, వనిత, మీనా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

**ఎర్రుపాలెం,నవభూమి,మే 2:** మండల కేంద్రం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ కి నూతనంగా నియమితులైన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్ రమేష్ కుమార్ ని మండల ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రుపాలెం మండల ముస్లిం సంఘం తరఫునుండి శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు బాధ్యతగా పోలీస్ శాఖకు పూర్తి మద్దతు పలుకుతామని అన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రమేష్ కుమార్‌కు అభినందనలు తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామికి సువర్ణ కిరీటధారణ

- మైత్రీ నగర్‌లో వైభవంగా ఉత్సవాలు
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 2:** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో శ్రీశ్రీశ్రీ అలివేలు మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సువర్ణ కిరీటధారణ మహోత్సవంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో నాయకులు జంగ లక్ష్మారెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మైత్రీ నగర్ దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్రమణ్యేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ భక్తవచ్చల రెడ్డి, ట్రెజరర్ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్స్ భిక్షపతి, మధుసూదన్ రెడ్డి, జివిఎస్ రామారావు, శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ సెక్రటరీలు పూర్ణనంద, శరత్, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు నాగ రమేష్, సుధాకర్ రావు, చంద్రశేఖర్, చీఫ్ అడ్వైజర్లు బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, కంది వెంకటేశ్వర రెడ్డి, చెన్నా రెడ్డి, మోహన్ రావు, రామలక్ష్మణరావు, కన్నగాళ్ళ శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, సంజీవయ్య, సుబ్బారావు, వెంక రాఘవయ్య, కార్యవర్గ సభ్యులు, కాలనీలవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ జీవి వెన్నెల గద్దర్











**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 2 :** కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ జి వెన్నెల గద్దర్ చెప్పారు. మే డే సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని కార్మికుల నిర్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో కాంగ్ కార్మికులకు ప్రత్యేక స్థానం ఉందని కార్మికులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆమె చెప్పారు. స్థానికురాలిగా తనకు కార్మికుల సమస్య పైన అవగాహన ఉందని సమస్యలు పరిష్కరించడానికి తాను అందరితో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, సీఎల్ యాదగిరి మరియు ఇతరులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం విజయంవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ధన్యవాదాలు.

# జేఎన్టీయూ హెచ్‌లో ఘనంగా వార్షిక మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వృద్ధి-2025

**కూకట్‌పల్లి, మే 02, (నవభూమి ప్రతినిధి) :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ వారు మే 2, 3 వ తేదీలలో వార్షిక మేనేజ్‌మెంట్ ఫెస్ట్ వృద్ధి 2025 ను విశ్వవిద్యాలయం పరిధిలోని యూజిసి ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ హెచ్ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఫెస్ట్లో జెఎన్టీయూ హెచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన అనేక కళాశాలల విద్యార్థులు అధికారిక, అనధికారిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పరిశ్రమల నుంచి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిలో డా. పి. రత్నాకర్, ప్రెసిడెంట్ %-% హెల్త్కేర్, ఇన్ఫోమైండ్స్ ఇంక్, డా. త్రివిక్రమ్, ప్రతినిధి డెలాయిట్, ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త కావితా రాజేష్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకొని, ప్రస్తుత మార్కెట్ ధోరణులు, పరిశ్రమలోని అవకాశాలు, లీడర్‌షిప్ నైపుణ్యాలపై విలువైన సూచనలు అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా. సింధు, సంతోష్ కుమారి పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నవజ్యోతి హై స్కూల్: విద్యార్థులను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – మే 2:(నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఇటీవల పదవ తరగతి ఫలితాల్లో సత్తచాటిన ఐడిపిఎల్ పట్వారీ ఎంక్లేవ్ కి చెందిన నవ జ్యోతి హై స్కూల్" విద్యార్థులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలువగా, పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన బాణావతు సింధు భాయ్ (584/600) , అమీరెడ్డి కార్తీక్ రెడ్డి (584/600) లతో పాటు 120 మంది విద్యార్థులు, విద్యార్థినులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యం నగదు ప్రోత్సాహక అందజేయగా, ఎమ్మెల్యే విద్యార్థిని,విద్యార్థులకు వారికి నగదు ప్రోత్సాహకం అందజేసి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన నవజ్యోతి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్యాజమాన్యానికి ముందుగా శుభాకాంక్షలు. పదవ తరగతి విద్య అనేది విద్యార్థులకు అత్యంత కీలకమని, విద్యార్థులు కష్టంగాకాకుండాఇష్టంగాచదివినట్లయితేబంగారుభవిష్యత్తునురూపొందించుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ ఎం. ఇందిరా రెడ్డి, డైరెక్టర్ ఆదిత్య కృష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ – మే 2:(నవభూమి ప్రతినిధి)** చలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సభ విజయవంతం అవ్వడంతో ఈరోజు చింతల్ లోనిఎమ్మెల్యేకార్యాలయంలో 132 – జీడిమెట్ల డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగాకలిసిపుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాల వైఫల్యంపై, అసమర్ధ పాలనపై నాయకులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి గల తేడాను తెలియజేయాలి. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతినాయకుడుప్రభుత్వవైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు





## కౌకూర్‌లోని ఫార్చ్యూన్ కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం

■ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి







**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 2:** 133 డివిజన్ మచ్చ బొల్లారంలోని ఫార్చ్యూన్ ఏ వెన్యూ వాసులకు మురుగు నీరు రోడ్డుపై నిలవడంతో పోయే దారి లేక చాలా ఇబ్బందిగా ఉన్నదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నారు . డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శుక్రవారం అధికారులతో కలిసి కౌకూర్ లోని ఫార్చ్యూన్ కాలనీలో పర్యటించారు . ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ సమస్యను వివరించారు . పైన ఉన్న కాలనీ వారి డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున ఏరులై పారుతున్నాయని అవుట్లెట్ లేక కాలనీ ముందు చెరువుగ తలపిస్తుంది అని వారి బాధను విన్నవించుకున్నారు పై అధికారులతో చర్చించి తగు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అభయమిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సి చిన్నారెడ్డి ఈ ఈ శ్రీ క్రాంతి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ డీజీఎం రాజు ఏఎంహెచ్వో రజిని డిఇ రఘు ఎలక్ట్రికల్ ఏఈ లక్ష్మీబాయి ఎస్ఎస్ ప్రభాకర్ కాలనీ వారు సోమాజీ వినోద్ గౌడ్ పిట్ల శ్రీనివాస్ గౌతమ్ రాయి రమణ రావు సీతారామరాజు అంతోని నాయకులు డోలి రమేష్ లక్ష్మణ్ యాదవ్ మల్లేష్ యాదవ్ ఢిల్లీ పరమేష్ ప్రశాంత్ రెడ్డి సందీప్ సతీష్ ముఖేష్ బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు

## కుల గణన సర్వే ఘనత కాంగ్రెస్ పార్టీదే

■ డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి



**మేడ్చల్– మే 2:(నవభూమి ప్రతినిధి)–** కుల గణన సర్వే నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయించడం, హర్షనీయమని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి అన్నారు. మేడ్చల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర చేపట్టిన సమయంలో దేశంలో కుల గణన చేయాలి అంటూ వివిధ వినతులు వచ్చాయని తెలిపారు. ఏ కులం లో ఎంత జనాభా ఉంది దాని ప్రకారం వారికి న్యాయం జరిగేలా చూడాలి అంటూ రాహుల్ గాంధీ పార్లమెంట్లో సైతం ప్రస్తావించారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆలోచనమొట్టమొదట తెలంగాణ రాష్ట్రం లోనే అంకురార్పణ జరిగిందని, ఒక సాంప్రదాయపద్ధతిలో, రాజ్యాంగానికి అనుగుణంగా కులగనన సర్వే చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందని డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయించడం కాంగ్రెస్ పార్టీ ఘనతే నని తెలిపారు. తెలంగాణలో కుల గణ కార్యక్రమాన్ని తీసుకున్న సమయంలో బిజెపి నేతలు కించపరిచారని, బిఆర్ఎస్ పార్టీ బడా నేతలు కుల గణ కార్యక్రమాల్లో పాల్గొనలేదని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కూడా కులగణ కార్యక్రమాన్ని చేపట్టడంతో ఆ నేతలు ఏ సమాధానం చెప్తారని ఎద్దేవా చేశారు. జనాభా ప్రతిపాదికన ఆయా కులస్తులకు న్యాయం జరపాలని తెలంగాణ ప్రభుత్వం కుల గణన కార్యక్రమాన్ని తీసుకుంటే విమర్శలు గుప్పించారని ఇప్పుడు అదే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టి బిల్లును పార్లమెంటుకు పంపించడం జరిగిందని, ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి పాస్ అయ్యేలా చూడాలని హరివర్ధన్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఎస్సీ డిక్లరేషన్ మాల మాదిగ రిజర్వేషన్ కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ముఖ్యంగా బీసీ ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసి బడుగు బలహీన వర్గాల పార్టీగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని హరివర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేతలు కబ్జాకు యత్నిస్తున్నారు!

### జీహెచ్ఎంసీ కార్మికురాలి ఆవేదన

**ఖైరతాబాద్, మే 2 :** నిలువ నీడ కల్పించేందుకు దివంగత వైఎస్ఆర్ ప్రభుత్వం తనకు ఇచ్చిన భూమిని కాంగ్రెస్ నేతలు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని జీహెచ్ఎంసీలో ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలు కన్నీటి పర్యంతమైంది. ఖైరతాబాద్ జోన్‌లోని జూబ్లీహిల్స్ సర్కిల్ 18 పరిధిలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న దేరంగుల నారాయణమ్మ తనకు జరిగిన అన్యాయాన్ని హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించింది.

గత 20 సంవత్సరాలుగా జీహెచ్ఎంసీలో పారిశుధ్య కార్మికురాలిగా సేవలందిస్తున్నానని నారాయణమ్మ తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత బేగంపేటలోని ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసులో ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయనను కలిసి తన గోడును వెల్లబోసుకున్నానని తెలిపారు. తనకు నిలువ నీడలేదని, ఏదైనా జాగా చూపిస్తే గుడిసె వేసుకుంటానని చెప్పగా, వెంటనే స్పందించిన వైఎస్ఆర్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఫిల్మ్‌నగర్‌లోని వినాయక్‌నగర్‌లో 124 గజాల స్థలం కేటాయించారన్నారు. చిన్న గుడిసె వేసుకొని భర్త, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తుండగా, ఆ స్థలం విలువైంది కావడంతో నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే, అతని అనుచరుల కండ్లు పడ్డాయన్నారు. గత 20 సంవత్సరాలుగా తన భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తూనే ఉన్నారని, 20 సార్లు గుడిసెను కూలగొట్టించారని, రెండు సార్లు తగులబెట్టించారన్నారు. తన భర్త మరణించిన తర్వాత ఆ నాయకుల వేధింపులు పెరిగాయని, ఆ స్థలం విషయంలో తనపై హత్యాయత్నం జరిగిందన్నారు. పారిశుధ్య కార్మికురాలిగానే కాకుండా భక్తి పాటలు, పద్యాలు ఆలపిస్తానని, ప్రవచనాలు చేస్తానని, జీహెచ్ఎంసీ ఉత్తమ సేవకురాలిగా గుర్తించగా, అనేక అవార్డులు అందుకున్నానని, గతేడాది గణతంత్ర పరేడ్‌లో సైతం పాల్గొనేందుకు ఆహ్వానం వచ్చిందన్నారు. కాని కాంగ్రెస్ నేతల చర్యల వల్ల తాను నీడ కోల్పోయానని వాపోయారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఈటల, మల్లారెడ్డి



**శామీర్‌పేట, మే 02 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియం చేసుకోవాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలంలో మూడుచింతలపల్లి, కేశవరం, జగన్ గూడ గ్రామాల్లో ఎంపీ, ఎమ్మెల్యే కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలన్నారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ వైస్ చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు, సొసైటీ పాలకవర్గం ఏకతాటిపై ఉన్నప్పుడే రైతులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, పలు పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కోర్ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి

## టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



**కూకట్‌పల్లి, మే 02, (నవభూమి ప్రతినిధి) :** విద్యార్థుల నైపుణ్యం ,ప్రావీణ్యం కి తగిన కోర్ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బషీర్ బాగ్ లోని తెలంగాణా రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కార్యాలయంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ని జేఎన్టీయూ హెచ్ విశ్వ విద్యాలయ పరిశోధక విద్యార్థులు, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు శరత్ కుమార్, జవ్వాజి దిలీప్, భరత్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ జేఎన్టీయూహెచ్ విశ్వ విద్యాలయం లో రాష్ట్రంలో అధిక ప్రావీణ్యం ఉన్న విద్యార్థులు చదువుతున్నారు. అందుకు తగ్గట్లుగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నయా అని ఆరా తీశారు. కోర్ కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలో విశ్వ విద్యాలయ అధికారులతో సైతం మాట్లాడి, కోర్ కంపెనీల యాజమాన్యాలు హెచ్ఆర్లతో విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనే సమావేశం నిర్వహిస్తానని అన్నారు. జేఎన్టీయూ హెచ్ విద్యార్థుల పక్షాన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం తరపున నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

# బీజేపీ దుండిగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బీజేపీ శ్రేణులు

**కుత్బుల్లాపూర్ – మే 2:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన కేంద్రం లోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం జణగనన తోపాటు కుల గణనకు కాబినెట్ కీలక నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోడీ  చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ ,రాష్ట్ర ఓబీసీ గీత సెల్ కన్వినర్ వెంకటేష్ గౌడ్ గారు, రాష్ట్ర ఎస్టీమోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి,బీజేపీ జిల్లా మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా నాయకులు ఏ శ్రీశైలంయాదవ్ ఎంబరి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ బీజేపీ నరేంద్ర మోడీగారి ప్రభుత్వం కేంద్ర కీబినెట్ జనగనన లో భాగంగా కుల గణన కూడా చేయడం బీసీ వర్గాలకు ఎంతో ఉపయోగకరం గత కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు అధికారంలో ఉండి కులాలను మతాలను విభజించి పాలించడం తప్ప  ఒరిగిందేం లేదు తెలంగాణ లో సంవత్సరం క్రితం నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలు కులగనన చేస్తున్నామని చెప్పి తూ తూ మంత్ర%శీ%గా కులగనన చేసి లెక్కలలో బీసీలను 10% తగ్గించి బీసీలకు అన్యాయం చేశారు,అసలు తెలంగాణలో క్రిస్టియన్లు లెక్కలో చూపించ కుండా అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా తెలంగాణతో పాటు యావత్ భారతదేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేది కేవలం బీజేపీ తోనే సాధ్యం అని కొనియాడారు బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ  బీజేపీ ప్రభుత్వం వచ్చినంకనే ఈరోజు అన్ని వర్గాలకు న్యాయం



జరుగుతుంది మోడీ సారథ్యంలో బీజేపీ 2.%వా% లో 10% %జుఔ% రిజర్వేషన్స్ కల్పించి పేద ఓసీ వర్గాలను ఆదుకున్నాడు 2023 ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీసీఎం చేస్తామని ప్రకటించడం జరిగింది ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి సుప్రీం కోర్ట్ ద్వారా వెంటనే ఆ ప్రక్రియ కు శ్రీకారం చుట్టడం ఈరోజు కులగనన ప్రకటన వల్ల బీసీ వర్గాల్లో కోటి ఆశలు చిగురింప చేశారు ఈ ఆనందం తో ప్రధాని నరేంద్ర మోడీగారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ తరపున మోడీగారికి ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేడం జరిగింది ఈ కార్యక్రమం లోసీనియర్నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ నాయక్,డి సీతారాంరెడ్డి, భానుగౌడ్, రాజ్ కుమార్,అందె అశోక్,వై శ్రీనివాస్ రెడ్డి యువనాయకులు యశ్వంత్,కొమ్ము ప్రశాంత్,మహిళా నాయకురాలు ఎన్ రోజా తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాచుపల్లి హైస్కూల్ కేటాయించిన 20 గుంటలస్థలంపై వాటర్ వర్క్స్ అధికారులు పేచీ

**కుత్బుల్లాపూర్ – మే 2:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి ప్రభుత్వ పాఠశాల నందు నూతనంగా 16 క్లాస్ రూముల నిర్మాణానికి సాఫ్ట్వేర్ కంపెనీ ముందుకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ స్థలం కోసం విద్యాశాఖ అధికారులు మరియు మేము వాళ్ళు మార్లు ఫిర్యాదు మేరకు కలెక్టర్ అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో చొరవ వల్ల సర్వే చేసి వాటర్ వర్క్స్ కి కేటాయించిన ఎకరం స్థలం కన్నా ఎక్కువ ఉన్న 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకి కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన వాటర్ వర్క్స్ అధికారులు మాత్రం 20 గుంటల స్థలం మాదే అని, నూతన క్లాస్ రూంలో నిర్మాణం చేయకుండా అడ్డుకోవడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ డిస్టిక్ లా ఆఫీసర్ చంద్రావతి  కలిసి వివరించగా వారు వాటర్ వర్క్ అధికారులతో మాట్లాడటం కాకుండా, తక్షణమే స్కూలు నందు కార్పొరేట్ సోషల్ రెస్పాండ్బులిటి కింద ప్రముఖ కంపెనీ క్లాస్ రూమ్ల నిర్మాణానికి స్థలం హోద్దులు చూపించాల్సిందిగా ఆర్టీవోకి ఆదేశించడం జరిగింది.

సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రజలకి తగినంత మంచినీరు అందించడం చేతగాని వాటర్ వర్క్స్ అధికారులు, నీళ్లు సరిగా పంపిణీ చేయకుండా మినిమం బిల్లు వసూలు చేసే మరియు యాంకర్ల ద్వారా బిజినెస్ చేసే వాటర్ వర్క్స్ అధికారులు పేద పిల్లల చదువుల కోసం నూతన క్లాస్



రూమ్ కార్పొరేట్ సంస్థ 16 క్లాస్ రూమ్ లో నిర్మాణానికి ముందు వస్తే అక్రమంగా ఆక్రమించుకున్న 20 గుంటల స్థలం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఒకవేళ క్లాస్ రూమ్ లో నిర్మాణానికి ముందుకు వచ్చిన సంస్థ వెనకకు వెళ్తే వాటర్ వర్క్స్ ఆఫీస్ ముట్టడిస్తామని, చదువుకునే ప్రభుత్వ పాఠశాల క్లాస్ రూముల నిర్మాణాన్ని ఇబ్బందులు కలిగిస్తే వాటర్ వర్క అధికారులను ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ భద్రకాళి భద్రేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు

## ■ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్ దంపతులు



**కూకట్‌పల్లి, మే 02, (నవభూమి ప్రతినిధి) :** వరంగల్ లోని శ్రీ భద్రకాళి భద్రేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం భక్త జన సందోహం మధ్య అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా సతి



సమేతంగా హాజరయ్యారు. ఆలయ పూజారులు రమేష్ దంపతులకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. రమేష్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, దేవేరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి

### మాల్ పీపుల్స్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ 4వ వార్షికోత్సవం





**ఇబ్రహీంపట్నం, మే 2 (నవభూమి ప్రతినిధి):** ప్రైవేట్ హాస్పిటల్లో సేవా దృక్పథంతో తక్కువ ఫీజులతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, చింతపల్లి సీఐ యాదయ్య లు సూచించారు. యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలోని పీపుల్స్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ 4వ వార్షికోత్సవ వేడుకల్లో సబ్ ఇన్స్పెక్టర్ మధు, చింతపల్లి ఎస్ఐ యాదయ్య, మర్రిగూడెం ఎస్ఐ క్రిష్ణా రెడ్డి, మాల్ గ్రామపంచాయతి సెక్రటరీ రాజులతో కలిసి వారు పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన అతిథులను హాస్పిటల్ మెనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ భాస్కర్, పోలేపల్లి వినోద్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ లు నందీశ్వర రెడ్డి, యాదయ్య లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యులు అందించడం లక్ష్యంగా ఆసుపత్రి నెలకొల్పడం అభినందనీయం అన్నారు. తక్కువ ధరలతో మెరుగైన అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించడం శుభ పరిణామం అని చెప్పారు. రానున్న రోజుల్లోనూ ఇదేవిధంగా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ భాస్కర్, పోలేపల్లి వినోద్ లు మాట్లాడుతూ మాల్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. గడచిన 4 ఏండ్లుగా సామాన్య ప్రజలకు మంచి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చులో అందిస్తున్నట్లు వివరించారు

## ఐపీవో రూ.800 కోట్లు సమీకరించేందుకు సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన కరోనా రెమెడీస్ లిమిటెడ్

**హైదరాబాద్ 02, ఏప్రిల్ (నవభూమి):** క్రిస్‌క్యాపిటల్ అనుబంధ సంస్థ సెపియా ఇన్వెస్ట్‌మెంట్స్ దన్ను గల ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ కంపెనీ అయిన కరోనా రెమెడీస్ లిమిటెడ్ తమ పబ్లిక్ ఇష్యూకి (ఐపీవో) సంబంధించి ముసాయిదా పత్రాలను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ విధానంలో మొత్తం రూ. 800 కోట్లు సమీకరించనుంది. ఇష్యూ కింద జారీ చేసే షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ చేయబడతాయి. మహిళల ఆరోగ్య సంరక్షణ, కార్డియో–డయాబెటో, నొప్పి నివారణ, యూరాలజీ తదితర ఉత్పత్తులను కంపెనీ తయారు చేస్తోంది. జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్), కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## తెలంగాణలో 1,500 కోట్ల గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్‌కు దారితీస్తున్న

# బయోగ్యాస్ రంగంలో విప్లవాత్మక సాంకేతికత

■ తెలంగాణలో 1,500 కోట్ల గ్రీన్ ఇన్వెస్ట్ మెంట్ కుదారితీస్తున్న బయోగ్యాస్ రంగంలో విప్లవాత్మక సాంకేతికత- బయోవెస్ట్ స్పంటెక్ ఎకోమాక్స్ మధ్య అంతర్జాతీయ సాంకేతిక భాగస్వామ్యం




**ఖైరతాబాద్, మే 2 (నవభూమి ప్రతినిధి)–** తెలంగాణ బయోగ్యాస్ ప్లాంట్ల అభివృద్ధికి భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టబడుతున్న విప్లవాత్మక సాంకేతికత ఆధారంగా, రూ. 1,500 కోట్లకు పైగా గ్రీన్ ఇన్వెస్ట్ మెంట్ ను ప్రకటించింది, బయెవెస్ట్ హోల్డింగ్ (సౌత్ ఆఫ్రికా) స్పాంటెక్ ఇంజనీర్లు (ఇండియా) ఎకో మాక్స ఎకో మాక్ ఎనర్జీ ఇండియా భారతదేశంలో బయోగ్యాస్ రంగంలో నూతన యుగాన్ని ప్రారంభించేందుకు చేతులు కలిపాయి,ఈ ఇండో–దక్షిణాఫ్రికన్ సాంకేతిక మార్పిడి ఒప్పందంలో, స్పన్ టెక్ తమ అత్యాధునిక బయోగ్యాస్ శుద్ధి వ్యవస్థలను . బయో వెస్ట్ కు అందించనుంది. అదే సమయంలో, బయో వెస్ట్ తమ 3 రెట్లు మెరుగైన బయోమిథేన్ ఫలితాలను ఇచ్చే హర్బా" ( హెర్బ" ) మాడ్యూలర్ డైజేషన్ సాంకేతికతను స్పంతెచ్ కు లైసెన్స్ ద్వారా అందించి, హైదరాబాదులో తయారీకి అనుమతించనుంది. ఈ ప్రణాళికతో దేశంలో స్వచ్ఛమైన శక్తి దిశగా ఒక నూతన అధ్యాయం ప్రారంభమవుతుంది. ఈ సాంకేతికతను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేయడంలో ఎకో మాక్ ఎనర్జీ హైదరాబాద్ ప్రత్యేక భాగస్వామిగా వ్యవహరించనుంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో వేలాది ఉద్యోగ అవకాశాలను కల్పించనుండగా, వ్యవసాయ సముదాయాలకు కూడా మద్దతునివ్వనుంది. ఎకో మాక్ ఎనర్జీ మొదటగా తెలంగాణలో 20 సి బి జిప్లాంట్లను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రతి జిల్లాలో ఒక ప్లాంట్ ను స్థాపించాలన్నది దీని తుదలక్ష్యం. ఈ ఉద్దేశంతో ఎకో మాక్స్ మరియు .స్పాన టెక్ సంస్థల మధ్య ఒక ప్రాథమిక అవగాహన ఒప్పందం (. ఎం ఓ యూ ) రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల సమక్షంలో చేసుకున్నారు. ఈ అంతర్జాతీయ భాగస్వామ్యం, భారత బయోగ్యాస్ పరిశ్రమ భవిష్యత్తును తిరుగులేని మార్గంలో తీసుకెళ్లనుంది.

హెర్బా. సాంకేతికత సామర్థ్యం, స్థిరత్వం మరియు మాడ్యూలర్ డిజైన్ తో బయోగ్యాస్ ఉత్పత్తిని మరింత సమర్ధవంతంగా చేస్తుంది. బయో వెస్ట్ యొక్క సూక్ష్మజీవి ఆధారిత డైజేషన్ లో నూతనత, స్పెన్ టెక్ సంస్థ యొక్క పరిశ్రమల తరహాలో శుద్ధి వ్యవస్థల రూపకల్పన నైపుణ్యం – రెండింటి కలయికతో ఇది సంపూర్ణమైన పరిష్కారంగా నిలుస్తోంది. ఎకో మాక్స్ ఎనర్జీ సి ఈ ఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం, రిత్విక్ రావు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణను గ్రీన్ ఎనర్జీ శక్తినిలయంగా మార్చడమే . ఎకో మాక్స్ లక్ష్యం, బయోగ్యాస్ ఆధారిత గ్యాస్ అవసరాల్లో స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, వేలాది గ్రీన్ ఉద్యోగాలను సృష్టించి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే మా ప్రయాణం. ఈ ప్రాజెక్ట్ కోసం యూరప్ దేశాల నుండి గ్రీన్ ఫండ్లు మరియు అభివృద్ధి బ్యాంకుల నుండి పెట్టుబడులను సమీకరిస్తున్నాము."

ఈ భాగస్వామ్యంపై స్పందిస్తూ, భారతదేశంలో దక్షిణాఫ్రికా రాయబారి హెచ్ ఈ. గిడియన్ లబానే ఇలా అన్నారు బయో వెస్ట్ . మరియు ఎకో మాక్స్ మధ్య ఈ భాగస్వామ్యం ఒక వ్యాపార ఒప్పందం మాత్రమే కాదు ఇది రెండు దేశాల కలసికట్టైన ఆవిష్కరణ ఆధారంగా శుభ్రమైన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకున్న ధైర్యవంతమైన అడుగు. హర్బ ఒక సాంకేతికత మాత్రమే కాదు, ఇది ఒక దృఢ సంకల్పానికి నిదర్శనం,"హీర్బ ప్రకృతితో పుట్టిన పథకం భవిష్యత్తును నిర్మించే పరిష్కారం హెర్బ్ వ్యవస్థ గేదెల వంటి జంతువులు తక్కువ శక్తితో వడపోత చేయగల శక్తిని అనుకరిస్తూ రూపొందించబడిన '%వీవఎ్రఘ్యుఅఖఎ్యుశ్రీ% మెకానికల్ కౌ గా పరిగణించబడుతుంది. ఇది వ్యవసాయ బయోమాస్ ను అత్యంత శక్తివంతమైన బయోగ్యాస్ గా మలిచే రెండు దశల సూక్ష్మజీవి డైజేషన్ ప్రక్రియను ఉపయోగిస్తుంది. బయో వెస్ట్ చైర్మన్ హారోల్డ్ ఎడ్వర్డ్స్ అన్నారు: " హెర్బ్ కేవలం మరో సాంకేతికత కాదు– ఇది పూర్తిగా కొత్త దృక్పథం, ఇది కేంద్రీకృతమై, స్కేలబుల్ అయి వ్యవసాయ, పారిశ్రామిక ఆవశ్యకతలకు అనుగుణంగా రూపొందించబడింది."

హెర్బ్ ప్రయోజనాలు: కేవలం 36 గంటల హోల్డింగ్ టైం (సాంప్రదాయ పద్ధతుల్లో 55 రోజులు)ఫీడ్ స్టాక్ కి 800 లీటర్ల బయోగ్యాస్ యీల్డ్80% పైగా హెచ్. 21 రెట్లు అధిక ఆర్గానిక్ లోడింగ్2 కే దూల్యూ కన్నా తక్కువ విద్యుత్ వినియోగంఫ్యాక్టరీ తయారీ మొబైల్ యూనిట్లు, నిర్మాణ పనుల అవసరం లేదుజీరో ఎఫ్లూయంట్ డిశ్చార్జ్ మరియు బైప్రొడక్టులుగా బయోచార్, వుడ్ వినిగర్, ఫుడ్– గ్రేడ్ సి ఓ ,, పోషక గల నీరు స్పాన్ టెక్ హెర్బ్సంస్థ ఈ " సాంకేతికతను భారతదేశంలో ప్రత్యేకంగా తయారుచేసి, అమలు చేసే భాగస్వామిగా వ్యవహరించనుంది. ఇది వ్యాప్తి, వ్యయం తగ్గింపు, ఉద్యోగ కల్పన మరియు స్కేలబుల్ బయోగ్యాస్ ప్లాంట్ల నిర్మాణానికి మార్గం వేస్తుంది. స్పాన్ టెక్ డైరెక్టర్ (టెక్నాలజీ ఇన్నొవేషన్) రామ్ గోపాల్ అన్నారు:హెర్బ్ భారతదేశ గ్రీన్ ఎనర్జీ దృష్టిని అనుసరిస్తూ, వ్యవసాయం, రవాణా, పరిశ్రమలపై ప్రభావం చూపే పరిష్కారాన్ని స్పాన్ టెక్ డైరెక్టర్ (టెక్నాలజీ ఇన్నొవేషన్) రామ్ గోపాల్ అన్నారు: హెర్బ్ భారతదేశ గ్రీన్ ఎనర్జీ దృష్టిని అనుసరిస్తూ, వ్యవసాయం, రవాణా, పరిశ్రమలపై ప్రభావం చూపే పరిష్కారాన్ని అందిస్తుంది. లివ్యవసాయ వ్యర్థం నుంచి పచ్చ ఇంధనంగా మార్పు:ఒక 8,000 టన్నుల వార్షిక వ్యవసాయ వ్యర్థాలను వాడే ప్లాంట్ ద్వారా హెర్బ్ తో, 7 టన్నులు/రోజు బయో సి ఎన్ జి 36 లక్షల డీజిల్ లీటర్ సమానమైన ఇంధనం2,440 టన్నుల ఫుడ్ –గ్రేడ్ సి ఓ 1,180 %ఎ%టపోషక నీరు981 డి ఎం ట బయోచార్ 80 ఎం ాువుడ్ వినిగర్ ఉత్పత్తి చేయవచ్చు. స్వచ్ఛమైన భవిష్యత్తుకు మూడు సంస్థల కలసికట్టైన విజన్: ఎకో మాక్ బయో వెస్ట్మరియు ,స్పాన్ టెక్ ఒక వినూత్న పద్ధతిలో బయో ఎనర్జీ వ్యవస్థలను నిర్మించేందుకు పునాది వేస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ మరియు వ్యవసాయ భాగస్వాములతో కలిసి వాణిజ్య స్థాయి ప్లాంట్లను ప్రకటించనున్నారు. బయో వెస్ట్వ్యవస్థాపకులు జోహాన్ బొతా మరియు ఒట్టో హాగర్ గారు అన్నారు: ఇది కేవలం భాగస్వామ్యం మాత్రమే కాదు – ఇది బయోగ్యాస్ పరిశ్రమకు కొత్త ప్రమాణాలను స్థాపించడానికి ఒక ప్రేరణ. మేము వినియోగదారుల అవసరాలను తీర్చడమే కాకుండా, భవిష్యత్తుకు మార్గం వేస్తున్నాం." ఐకాలాబ్ హబ్ ఫౌండేషన్ ఈ భాగస్వామ్యాన్ని . బి 2 జి రెవెన్యూ మార్గాలుగా వినియోగించి పబ్లిక్ ప్రొక్యూర్ మెంట్ లో కొత్త దారులను తెరిచేందుకు సహకరిస్తుంది. ఐకొలాబ్ చైర్మన్ శ్రీ ఎల్. శ్రీనాథ్ రెడ్డి గారు చెప్పారు: " ఎకో మాక్స్ .స్పాన్ టెక్ బయో వెస్ట్ భాగస్వామ్యం ద్వారా మేము భారతదేశ 2030 నూతన శక్తి లక్ష్యాలు మరియు 2070 నెట్– జీరో విజన్ ను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేస్తున్నాము.

## ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత: కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్

**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మండల సకల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం శుక్రవారం మండల రిసోర్స్ కేంద్రంలో నిర్వహించబడింది. కొత్తగూడెం మండలం నుండి పదవ తరగతి పరీక్షలకు 783 మంది విద్యార్థులు హాజరుకాగా 693 మంది ఉత్తీర్ణత సాధించి 89 శాతం ఉత్తమ ఫలితాలను నమోదు చేసినందున హెచ్ఎం, ఉపాధ్యాయ బృందంనకు ఎంఈఓ డాక్టర్ ఎం ప్రభుదయాల్ అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారం ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత ఈనెల 10లోపు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వర్షపునీరు వృధా కాకుండా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కనుక విధిగ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో గల సకల ప్రభుత్వ పాఠశాలలకు గత నెల పదవ తేదీన ఏకరూప దుస్తుల క్లాత్ వచ్చిన వెంటనే స్వయం సహాయక బృందాలకు ఇచ్చినట్లు తెలిపారు.

# నేటి యువత ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలి

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు



**కూకట్‌పల్లి, మే 02, (నవభూమి ప్రతినిధి) :** నేటి యువత ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి చెందవచ్చని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు అన్నారు. కూకట్ పల్లి వెంకట్రావునగర్ లో శ్వేతాసుధీర్ వెలుగోటి ఏర్పాటు చేసిన కిల్ బట్టర్ బేక్ బ్యాటర్ బేకరీని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్స్ ని ప్రవేశపెట్టిందని దానిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. ఈ బేకరీని ఏర్పాటు చేసిన శ్వేతాసుధీర్ వెలుగోటి ని అభినందించారు.

# రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

### సమ్మర్ క్యాంపును ప్రారంభించిన ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్ పల్లి, మే 02, (నవభూమి ప్రతినిధి) :** ఏ.ఎస్.రాజు నగర్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్లో ఎకె స్టీమ్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మర్ క్యాంప్ ను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెరిగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని ఎకె స్టీమ్ నిర్వాహకులు సందీప్ చాంద్, ట్రైనర్ ఇషాంత్, స్పోర్టింగ్ మెంబర్లు వసంత్, శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విలువలతో కూడిన విద్య నేర్పండి

### విశ్వశాంతి విద్యార్థులకు సీఐ అభినందన

**సత్తుపల్లి, నవభూమి, మే 2 :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విశ్వశాంతి విద్యార్థులను సత్తుపల్లి పట్టణ సిఐ తెల్లబోయిన కిరణ్ అభినందించారు. వారిలో అర్షియా ( 569), గీతాశ్రీ (558), అపర్ణ(556), యోచిత (550) ఉన్నారు. విశ్వశాంతి లో జరిగిన అభినందన కార్యక్రమంలో సీఐ కిరణ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల కృషికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడైతే వారు భవిష్యత్తులో ఉన్నతంగా రాణిస్తారని పేర్కొన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కృషి , పట్టుదలతో శ్రమిస్తే ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. కొద్దిమంది విద్యార్థులతో ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 12 మంది 500 పైగా మార్కులు సాధించారని అన్నారు.

# గొర్రెల స్కామ్.. దళారి మొయినుద్దీన్ అరెస్ట్

**హైదరాబాద్ మే 02, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన గొర్రెల పంపిణీ స్కాం కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ1 నిందితుడు మొయినుద్దీన్‌ను శుక్రవారం ఉదయం ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో మొయినుద్దీన్‌పై పోలీసులు ఎల్‌వోసీ జారీ చేశారు. మొయినుద్దీన్ కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరి పాస్ పోర్టును అధికారులు ఇన్పౌండ్ చేశారు. ఈ క్రమంలోనే మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.
గొర్రెల స్కామ్‌లో కేసు నమోదు అయినప్పటి నుండి మొయినుద్దీన్ ఆయన కొడుకు ఈక్రముద్దీన్ ఇద్దరూ పరరీలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మొయినుద్దీన్ హైదరాబాద్ చేరుకోగానే ఇమ్మిగ్రేషన్ సహకారంతో శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే అదుపులోకి తీసుకున్నారు. గొర్రెల స్కీమును స్కాముగా మర్చి రూ. 1200 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఇప్పటి వరకు గొర్రెల స్కాములో 17 మందిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్, గొర్రెల మేకల పెంపకం సమైక్య మాజీ ఎండీ రామచందర్ నాయక్, పలువురు వెటర్నరీ అధికారులు అరెస్ట్ అయ్యారు. లోలోన ది లైవ్ కంపెని పేరుతో దళారి వ్యాపారానికి మొయినుద్దీన్ అతని కుమారుడు ఈక్రముద్దీన్ తెరలేపారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని తేలడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విచారణను ఏసీబీ అధికారులకు అప్పగించింది. ఈ కేసులో ఇప్పటి వరకు 17 మందిని అరెస్ట్ చేయగా.. ఇవాళ %ా%1 నిందితుడు అయిన మొయినుద్దీన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. అతన్ని వెంటనే విమానాశ్రయం నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో మొయినుద్దీన్‌దే కీలక పాత్ర అని అధికారుల విచారణలో వెల్లడైన విషయం తెలిసిందే.
కాగా మొహినుద్దీన్ నివాసంలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు చేశారు. ఈ సోదాల్లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మొహినుద్దీన్ భార్య కోకాపెట్‌లోని మూవీ టవర్స్ నివాసలో ఉంటున్నారు. మొహినుద్దీన్ నుంచి అతని భార్య బ్యాంకు ఖాతాకు భారీగా నగదు బదిలీ అయినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. సెర్చ్ వారెంట్ చూపించి ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. అర్ధరాత్రి వరకు సోదాలు చేశారు. సోదాల అనంతరం రెండు కార్లతో పాటు పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# పథకాలకు పార్టీ పదవులకు అర్హులైన వారి ఎంపికకు గ్రామ కమిటీ

- నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం
- రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద విజయ్ కుమార్

**సత్తుపల్లి, నవభూమి, మే 2 :** గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, పార్టీ పదవుల్లో నాయకుల ఎంపికకు గ్రామ కాంగ్రెస్ కమిటీ నిర్ణయమే అమలు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఉన్నారు. శుక్రవారం పట్టణం లోని ఎమ్మార్ గార్డెన్స్ లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని విషయాల్లోనూ గ్రామ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగాలన్న మీ నిర్ణయమే తుది నిర్ణయం అన్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో పార్టీకి నాయకత్వం వహించి కార్యకర్తలను సమన్వయ పరిచిన వారందరి పదవులు ఎక్కడికి పోవున్నారు. ఇప్పుడున్న గ్రామ, మండల స్థాయి నాయకులు భవిష్యత్తులను నాయకులుగా ఉంటారన్నారు. ప్రస్తుత పార్టీ పదవులు ఎటువంటి మార్పులు చేర్పులు ఉండమన్నారు. అంకితభావంతో ప్రజలకు పార్టీని మరింత చేరువ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న అన్ని పథకాలు వివరాలను ప్రజలకు కులం కుషాంగా వివరించాలన్నారు. ముఖ్య అతిధులుగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గాప్రసాద్,సంస్థగత స్థానిక ఎన్నికల ఖమ్మం జిల్లా పార్లమెంట్ స్థాయి ఇంచార్జ్ పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు అయింది అన్నారు. ఈ స్వల్ప కాలంలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో పనిచేస్తూ పదవులు ఆశించకుండా పార్టీని బలోపేతం చేస్తున్న వారిని గుర్తిస్తామన్నారు. పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అంటూ విభేదాలు ఏమి ఉండమన్నారు. అందరికీ సమాన స్థాయి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులో పార్టీ వారికే ప్రాధాన్యత లభించేలా చూస్తున్నామన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ఎల్ డి ఎం ఆర్ సి అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు గాదే చెన్నకేశవరావు, సత్తుపల్లి, కల్లూరు మర్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాధ్, ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి,తుమ్మల, పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభం ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికీ మౌనం పాటించారు.







